ప్రజాశక్తి

Vol. 2, no. 72

(Mar. 17, 1947)

బెజవాడ, 1947

Prajāśakti

Vol. 2, no. 72

(Mar. 17, 1947)

Bejavāḍa, 1947

Regd. No. 4486 | 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 17—3—47 సోమవారం [సంచిక 72

తేదీ మార్పు

ఆంధ్ర యువజన ప్రతినిధులు మార్చి 20 న ఓగిరాలకు వస్తారు

ప్రతినిధి యువజన ప్రతినిధులు చినవోగిరాలలో జరుగు జిల్లా యువజనమహాసభకు మార్చి 20 వ తేదీ ఉదయం 11 గంటలకు వస్తారు. లోగడ ప్రకటించిన 19 వ తేదీ రాత్రి మహాసభ కార్యక్రమమంతా 20 వ తేదీ రాత్రికి 8½ గంటలకు జరుగుతుంది. ఈ మార్పును గుర్తించి ప్రజలు, యువకులు 20 వ తేదీ రాత్రికే మహాసభకు రా ప్రార్థన. (ఆహ్వాన సంఘం)

సి. పి. లో 112 మంది ఉపాధ్యాయుల [illegible]

వాగ[illegible]

ఇంతవరకు యు.పి. కొన్ఫిడ్[illegible] చేసినందుకై 112 మంది ప్రాథమికో[illegible] చేశారు.

తమకోరికలను విచారణకు ర్తమందు పెట్టాలని కోరితను ప్రధాని రవిశంకరశుక్లా నిరాకరించారు. ఆ విధంగా [illegible] వలన ఏమీలాభంలేదని ఈ వదించారు.

విభజన కాంగ్రెసు సూత్రాలకు విరుద్ధం

శరచ్చంద్రబోసు ప్రకటన

కలకత్తా, మార్చి 15

పంజాబు విభజనను గూర్చి కాంగ్రెస్ [illegible] కమిటీ చేసిన తీర్మానం కాంగ్రెస్ [illegible] సాంప్రదాయాలకువిరుద్ధమంటూ శరచ్చంద్రబోసు అ. ప్రె. విలేఖరికి ఇలా చెప్పారు:

"కాంగ్రెసు పంజాబును విభజించాలనడం [illegible] హెచ్చరిక ఇవ్వడం అవసరం. పంజాబును ముస్లిం ప్రాంతం, ముస్లిమేతర ప్రాంతముగా విభజించాలంటున్నారు. కాంగ్రెసు అధ్యక్షుడు ఒక విలేఖరితో మాట్లాడుతూ ఈ విభజన మాత్రం బెంగాలుకు కూడ అన్వయిస్తుందన్నాడు.

"[illegible] విభజనకు మతాన్ని ముఖ్య ప్రాతిపదికగా తీసుకోవడంతో కాంగ్రెస్ తన [illegible] పోగొట్టుకొంది. అఖండ [illegible] చేస్తున్న ప్రచారం అంతా ఇందుతో పోయినది.

"ఈ తీర్మానానికి ,కారణం విస్పృహ భావమే. మనలో భీతాహం బయలుదేరి ఇలా పనిచేస్తున్నది. రాష్ట్రాలను మతంవారీగా విభజించినంతమాత్రాన మతసమస్య పరిష్కారంకాదు. ఇలా విభజించినా కొందరు హిందువులు, ముస్లిములు కలిసేఉండవలసి వస్తుంది.

"ప్రతి రాష్ట్రంలోను ఒకొకమతానికి ఒకొక ప్రాంతం విభజించి ఇవ్వగలమా? ఇందు మూలంగా తగాదాలు మరింత చెలరేగుతాయి. స్వతంత్ర రాష్ట్ర నిర్మాణం ఇండియాను మధ్య యుగానికి కొనిపోవడమే అవుతుంది.

"ఈ అభివృద్ధినిరోధకమూ, విప్లవ వ్యతిరేకమూ అయిన విభజన ద్వారా దాలరోజులు మన పురోగమనం ఆగిపోతుంది. మత సమస్యకు పరిష్కారం సామాజిక న్యాయాన్ని అమలుజరపడంతోనే పోతుంది. ఏ మతం వారమైనా మన రాజకీయ ఆర్థిక సమస్యలు ఒక్కటే. పోషలికలు ఒక్కటే ఇందుకు పరిష్కారం.

"కొందరపడి ఈ ఆత్మహత్యాకరమైన పరిష్కార పద్ధతిని అమలు జరిపితే మరింత గందరగోళం విధ్వంసనం మాత్రమే జరుగుతుంది."

విభజనకు జమయత్ వ్యతిరేకత

ఢిల్లీ, మార్చి 15

జమయత్-ఉల్-ఉలేమా హింద్ సంఘం ఇలా తీర్మానించింది.

"జమయత్ ఎల్లప్పుడూ సంయుక్త భారత దేశాన్నే వాంఛిస్తున్నది, మతాల వారీగా విభజన జరపడం ప్రజలకు వినాశకరమైన పద్ధతి. ముఖ్యంగా ఇలాంటి విభజన ముస్లిములకు నష్టం.

"పంజాబు విభజన గూర్చి కాంగ్రెసు చేసిన తీర్మానం కాంగ్రెసు ఆశయాలకే విరుద్ధం, పంజాబు విభజనే అమలు జరిగితే, దేశమంతా ఇలాగే విభజించబడవలసివస్తుంది. ఇందుతో ఐక్యత నాశనమైపోతుంది."

బెంగాలు విభజన మహాసభ సుముఖత

కలకత్తా, మార్చి 15

ఈరోజు రాష్ట్రంలోని హిందూమహాసభ నాయకుల సమావేశం జరిగింది. శ్యామ ప్రసాద్ ముఖర్జీ అధ్యక్షత వహించారు. 160 మంది ప్రతినిధులు వచ్చారు.

బెంగాలు హిందువులకు ప్రత్యేక రాష్ట్రం కావాలని, బెంగాలును విభజించాలని సభలో తీర్మానం తయారు చేసేందుకు ఒక ఉప సంఘాన్ని నియమించారు.

నాయకులు తమ బాధ్యత గుర్తించాలి

అంతవరకు కలహాలు పోవని కవాషీర్

కలకత్తా, మార్చి 15

పార్వర్డుబ్లాకు అధ్యక్షుడు శార్దూలసింగు కవాషీర్ పంజాబు ఘటనల గూర్చి ఇలా ప్రకటించాడు:

"ఈ దావాగ్ని ఇరువైపులనున్న మతవాద నాయకుల తెలివితక్కువతోనే బయలుదేరింది. ఈ మతవాద నాయకులు తమ సోదర మతప్రజల విషయంలో తమకే మాత్రం బాధ్యతలేనట్టు మాట్లాడుతుంటారు.

"కేవలం రాజకీయ నాయకుల పర్యటనలతో శాంతి ఏర్పడదు. ప్రతి మతనాయకుడు ఇతర మతాల్ల బాధ్యతనే కూడ బాధ్యత వహించాలి. అందుకు ఇప్పుడున్న మత వియోజకవర్గాలు పోవాలి. అందరు రాజకీయ వాదులూ అందరు ప్రజలకూ బాధ్యులు కావాలి.

"ఇంతేగాక ఈ అరాచకాలకు పోలీసులు, సిరంకుశోద్యోగులుకూడబాధ్యులు. గవర్నర్ కూడ ఇందుకు బాధ్యుడని చాలమంది చెబుతున్నారు.

"ఏమైనా ఇరువైపుల నాయకులూ బాధ్యతతో ప్రవర్తిస్తే శాంతి ఏర్పడుతుంది."

విభజన కూడదు

గాంధీజీ అభిప్రాయం

పాట్నా, మార్చి 12

మంగళేశ తటాకందగ్గర జరిగిన ప్రార్థన సభలో గాంధీజీ రాష్ట్ర విభజన గూర్చి ఇలా అన్నారు:

"పంజాబునుగాని, బెంగాలునుగాని, మరి ఏ ఇతర రాష్ట్రాన్నిగాని విభజించడానికి నేనేమాత్రం అంగీకరించను."

కత్తితో సాధించే శాంతి శాశ్వత ఫలితాన్నివ్వదు

ఖుస్రూపూర్‌లో గాంధీజీ

పాట్నా, మార్చి 15

నిన్నటి సాయంకాలం ఖుస్రూపూర్‌లో జరిగిన ప్రార్థనానంతర సమావేశంలో గాంధీజీ ఈ విధంగా చెప్పారు:

"దేశం ముందు నేడు రెండే మార్గాలున్నాయి. ఒకటి పంజాబుమాదిరిగా దెబ్బకు దెబ్బ తియ్యడం. రెండోది అహింసామార్గం. మొదటిపద్ధతిలో తాత్కాలికంగా శాంతి ఏర్పడినా ద్వేషాగ్ని అగ్నిపర్వతంలాగ లోలోపలనే ప్రజ్వరిల్లుతూంటుంది. హింస ప్రతీకారంవలన చల్లారదు. జాగ్రత్తగా ఆలోచించండి. ఆ అహింసావిధానం మీ మనస్సుకు పట్టిపోతే ముస్లింపోదరుడికి అపకారం చేయలేరు."

నేటి మధ్యాహ్నం గాంధీజీ బీహార్ గవర్నర్ సర్ హ్యూడౌ మిస్కొను కొని మాట్లాడారు. గాంధీజీ [illegible] బీహార్ బాధితుల నిధికి రు. 1222-11-0 లు వసూలయింది, సాయంకాలం బంకిపూర్ మైదానంలో సమావేశం జరిగింది, సభకు 50 వేలమంది ప్రజలు వచ్చారు. ఈ సభలో బీహార్ హిందువుల తరపున తాము ముస్లింలకు ఎట్టి ప్రమాదమూ కలగదని హామీ యిచ్చినట్లు గాంధీజీ ప్రకటించారు.

"నేను ముస్లిములకిచ్చిన హామీ విలపెట్టండి." అని అన్నారు.

పంజాబులో నెహ్రూ సంచారం

లాహోరు, మార్చి 15

పండిత నెహ్రూ కొట్లాటలు జరిగిన ప్రాంతాలను పరిశీలించేందుకు ఈ రోజు రావల్పిండికి విమానంలో వెళ్ళాడు. అయన విమానంలోపోతూ చాల ప్రదేశాలను చూచాడు. దుడియాల్ గ్రామంలో ఇంకా ఇళ్ళు కాలుతుండడం కనిపించింది.

నెహ్రూ సైనికాధి కారులతో సంప్రతించాడు. రావల్పిండిలోని ఒక కాందిశీకుల కొంపు చూచాడు. అందులో 5,204 పెద్దవాళ్ళు, 2,545 మందిబాలబాలికలు ఉన్నారు. వారికి నెహ్రూ ఇలా చెప్పాడు.

"నేడు ఏర్పడుతున్న చిక్కులన్నీ మనను విషమపరీక్షకుగురి చేస్తున్నవి. వీనిని దాటి పోగలం. ప్రభుత్వం సాధ్యమైనంతవని చేస్తుంది. ప్రజల భయభ్రాంతులుకారాదు. ప్రమాదంలో ఉన్నవారిని రక్షించాలి. కాందిశీకులకు రక్షణనివ్వాలి. కొట్లాటలు వ్యాపించకుండాచూడాలి. వీనితో శాంతిస్థాపన సాధ్యమవుతుంది."

రావల్పిండిమండి నెహ్రూ తిరిగివచ్చి లాహోరులో కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశంలో పాల్గొన్నాడు. రేపు ముల్తాన్ ప్రాంతం వెడతాడు.

లీగునాయకుల పర్యటనం

ముస్లింలీగు నాయకులు మందాత్‌ఖాన్, మియా ఇఫ్తికారుద్దీన్ ఈరోజు మొదలు, రావల్పిండి ప్రాంతాలకు వెడుతున్నారు. గుజరాత్‌లో గజన్‌వరాలీకూడ వీరిని కలుసుకున్నాడు. మౌలానా గజ్నవీ శాంతిస్థాపనకు తిరుగుతున్నారు.

తాత్కాలిక ప్రభుత్వసభ్యుడు అబ్దుర్‌రబ్ నిష్తార్ కొట్లాటలు జరిగిన ప్రాంతాలలో ఆదివారంనుండి మూడురోజులు పర్యటనం చేస్తాడు.

కొండప్రాంతాలకు దగ్గరనున్న ఒక పట్టణాన్ని 3000 మంది కొండజాతులువచ్చి చుట్టుముట్టారు. కాని లీగు కాందిదళం సర్దార్ ముంతజాలీఖాన్ నాయకత్వంక్రింద తీవ్రంగా శాంతికై పనిచేసింది. కొండజాతి ప్రజలను ఎంతో ప్రాధేయపడి వెనక్కుపంపించి వేయగలిగారు.

బెజవాడకు రేడియో స్టేషను

కేంద్ర ప్రభుత్వపు 8 ఏళ్ళ ప్రణాళిక

న్యూఢిల్లీ, మార్చి 15

నేడు ప్రచార, వార్తా మంత్రి సర్దార్ వల్లభాయిపటేల్ పత్రికా ప్రతినిధుల సభలో రేడియో స్టేషన్ల నిర్మాణనికై కేంద్ర ప్రభుత్వం తయారు చేసిన 8 ఏళ్ళ ప్రణాళికను వివరించారు.

దీనిప్రకారం బెజవాడలో 20 కిలోవాట్ల శక్తిగల మీడియం వేవ్ రేడియోస్టేషను నిర్మించబడుతుంది.

బందరు ప్రిన్సిపాలు దురాగతం

50 మందికి హాల్ టిక్కెట్లు నిరాకరించాడు

బందరు, మార్చి 15

ఇంటర్ సీనియర్‌క్లాసు విద్యార్థులకు 50 మందికి హాలు టిక్కెట్లు ఈయకుండా ప్రిన్సిపాల్ నిరాకరించాడు. మరి [illegible] గురు నాల్గవ సంవత్సర (బి. ఏ.) విద్యార్థులను కొన్ని [illegible]లలో డిస్మైన్ చేశాడు. ఈ బందరు ప్రిన్సిపాల్‌చేసే చర్యలకు విద్యార్థిలోకమంతా అట్టుడికినట్లు ఉడికిపోతోంది.

పంజాబు కొట్లాటలు

మొత్తం మరణాలు 1336 గాయపడ్డవారు 1110

లాహోరు, మార్చి 15

పంజాబులోని మతకలహాల విషమస్థితి ఇంకా అదుపులోనికిరాలేదు. విపరీత ధనజన నష్టంకలుగుతున్నది.

మతకలహాలు ఆరంభమైన తర్వాత మార్చి 15 వరకు చనిపోయిన వారిసంఖ్య 1036; తీవ్రంగా గాయపడిన వారిసంఖ్య 1110 అని అధికారు[illegible].

అటక్ జిల్లాలో కానత్ తాలూకాలో ఇళ్ళు తగులబెడుతున్నారు. [illegible]లో జననష్టం చాలఎక్కువగా ఉన్నది. గ్రామప్రాంతాలలో ప్రజలు భయభ్రాంతులై ఉన్నారు. సహాయార్థంమిలిటరీనిఆశ్రయిస్తున్నారు.ఈజిల్లాకు మిలటరీ పటాళం మరొకటి వెళ్ళింది.

మిలిటరీ కాల్పులలో 16 గురి మరణం

కానోహి ప్రాంతంలో మిలిటరీ తుపాకులు కాల్చింది. ఇందులో 16 గురు చనిపోయారు. తమాల్‌ఖార్‌ని పూర్తిగా రౌడీలు దోపిడీ కాచేరు. ప్రాణనష్టం కూడ చాల ఎక్కువగా జరిగినట్లు వార్తలు వస్తున్నవి.

దొంకలిదేవి, తారక్వాల్, దేరాబాబా సాహెబు అనే గ్రామాలను దోపిడీ చేసి విధ్వంసం చేశారు.

14 గ్రామాలలో దోపిడీలు

మెలింజిల్లాలోని దుడియల్ గ్రామాన్ని సాయుధులైన జనం ముట్టడించిన తర్వాత మరి 14 పరిసర గ్రామాలకు కొట్లాటలు వ్యాపించాయి. ఇళ్ళను తగులబెట్టి రౌడీమూక దోచుకుంటున్నారు. మిలిటరీ వచ్చి కొందరిని అరెస్టు చేసింది.

కుషాబ్‌లో అరాచకం

కుషాబ్ అనేచోట గురువారం పరిస్థితి విషమించింది. శుక్రవారం హిందువుల షాపులు, ఇళ్ళు, దేవాలయాలు దోచివేశారు. దాదాపు 50 వేల రూపాయల ఆస్తి నష్టమైనదని అంచనా వేస్తున్నారు.

అంబాలిషన్‌లో మాత్రం, పరిస్థితి కొంత శాంతంగా వుంది. అమృతసర్‌లో 24 గంటలుగా శాంతంగా వుంది. లాహోరు పట్టణం శాంతంగావుంది.

ప్రభుత్వ ప్రకటన

ప్రభుత్వ ప్రకటన యింకా యీ క్రింది వివరాల నిస్తున్నది:

లాహోరులో ఖూనీలు, దోపిడీలు చేశారని 82 మందిని అరెస్టుచేశారు. మొత్తం అరెస్టులు 169. రూ 15600 వెలగల ఆస్తిని పోలీసులు పట్టుకున్నారు.

ముల్తాన్ ప్రాంతంలో 10 గ్రామాలలో 75 షాపులు, ఇళ్ళు పూర్తిగా దోచుకుని రౌడీలు కాల్చివేశారు. 45 మంది ఇక్కడ చనిపోయారు. 46 మంది గాయపడ్డారు. చనిపోయినవారిలో 5 గురు పోలీసులు, 2 సైనికులు.

రావల్పిండి ప్రాంతంలో 34 ఇళ్ళు తగులబెట్టారు. మిలిటరీ దోపిడీగాండ్రపై కాల్పులు సాగించింది.

మెలియా జిల్లాలోని దుడియాల్ [illegible] రౌడీలు దాడిచేయగా మిలిటరీవారిపైకాల్పులు సాగించింది. కాల్పులలో 80 మంది చనిపోయారు. 15 మధ్యాహ్నం వరకు కొట్లాటల్లో జననష్టం: పట్టణాలలో చావులు 493; గాయపడినవారు 812; గ్రామాలలో చావులు 485; తీవ్రంగా గాయపడ్డవారు 103; మొత్తం రాష్ట్రంలో చావులు 1036; తీవ్రంగా గాయపడ్డవారి సంఖ్య 1110.

జబ్బల్‌పూర్ మున్సిపల్ కార్మికుల సమ్మె

వేయిమందికిపైగా సమ్మెచేశారు

జబ్బల్‌పూర్, మార్చి 15

యు. పి. రాష్ట్రమునిసిపల్ కార్మికుల యూనియన్ పిలుపుపై వేయిమందికిపైగా జబ్బల్పూరు మునిసిపల్ కార్మికులు తమ కోరికలు నెరవేర్చుకొనేటందుకై నేటి ఉదయంనుండి సమ్మెప్రారంభించారు.

నిరాహారవ్రత సమాప్తి

కోయంబత్తూర్, మార్చి 15

జొన్నఅన్నం బదులుగా వరిఅన్నం ఇస్తామని అధికారులు వాగ్దానం చేయడంచేత కోయంబత్తూర్ సెంట్రల్ జైలులోని కార్మిక నాయకులు నిరశనవ్రతం మానివేశారు.

కాశీ కలహాలు

బెనారెస్, మార్చి 15

కాశీలో నేటి సాయంత్రంవరకు కొట్లాటల్లో 4 గురిని పొడిచివేయడం జరిగింది. మిలిటరీ కూడ వచ్చింది. ఇంతవరకు కొట్లాటల్లో 15 మంది చనిపోయారు. నిన్నటి రోజు మాత్రమే 9 మంది చనిపోయారు. కర్ఫ్యూ ఉచ్చితంగా అమలుపెట్టబడింది.

యు. పి. ప్రభుత్వ పోలీసు శాఖామంత్రి రఫీ అహమ్మద్‌కిద్వాయ్ ఇక్కడికి వచ్చారు.

సరిహద్దు రాష్ట్రంలో

పెషావర్, మార్చి 15

సరిహద్దురాష్ట్ర ప్రభుత్వం అక్కడి మత కలహ పరిస్థితిని గూర్చి ప్రకటించింది.

"హజియాన్ గ్రామంలో కొట్లాటలు, ఇళ్ళకు నిప్పుపెట్టడం జరుగుతున్నది. పెషావర్‌లో ముగ్గురిని పొడిచి చంపివేశారు. మిలిటరీ గస్తీ తిరుగుతున్నది. గ్రామాలనుండి 800 హిందూ సిక్కు ప్రజలను మిలిటరీ సాయంతో పట్టణానికి తీసుకువచ్చాము."

మైసూర్ సంస్థానానికి మద్రాస్ ప్రభుత్వ తోడ్పాటు

కార్మిక సమావేశంపై నిషేధం

మద్రాసు, మార్చి 12

మద్రాసురాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షుడు వి. చక్కరయ్య చెట్టియార్ క్రింది ప్రకటన చేస్తున్నారు:

మైసూరు సంస్థానంలోని కోలారు బంగారుగని కార్మికసంఘ కార్యవర్గ సమావేశం యీనెల 9 వ తేదీన చిత్తూరుజిల్లా (బ్రిటిష్ ఇండియా)లోని కుప్పంలో జరుగుతుందని ప్రకటింపబడింది. కోలారు కార్మికుల సమావేశాలేవీ 2 నెలలవరకూ జరగరాదంటూ చిత్తూరుజిల్లా [illegible] 144 వ సెక్షను జారీచేశారు. ఈ సమావేశంవల్ల శాంతిభంగంకలుగుతుందో అర్థంకాకుండావుంది.

కోలారు కార్మికనాయకులు మైసూరు సంస్థానం నుండి బహిష్కరింపబడ్డారు. అందుచేత వారు బ్రిటిష్‌ఇండియాసరిహద్దులో వున్న చిత్తూరుజిల్లా ప్రాంతంలో, తోటలలోను, కొండలపైనీ సమావేశాలు ఏర్పాటు చేసుకోవలసి వచ్చింది. ఈనిషేధం యీపాటి అవకాశంకూడా లేకుండా చేసింది.

మైసూరు కాంగ్రెసునాయకులు పోరాటం గురించి, కాంగ్రెసు నాయకులతో చర్చలు సాగిస్తున్నారు. మైసూరు సంస్థాన నిరంకుశ పరిపాలనను ఎదిరిస్తూ, పౌరహక్కులకోసమూ, బాధ్యతాయుత ప్రభుత్వంకోసమూ వారు పోరాటానికి సిద్ధపడుతున్నారు. అటువంటప్పుడు మద్రాసు కాంగ్రెసు ప్రభుత్వం యిటువంటి నిషేధాన్ని ప్రయోగించడం ఏమాత్రం సమంజసంగాలేదు. ఇది సంస్థానానికి తోడ్పడమే అవుతుంది. ఈ చర్యను అందరూ ఖండించాలి. కోలారు కార్మికులకు వారి కష్టదశలో మన సానుభూతి నందివ్వాలి. ప్రజలూ, పత్రికలూ యీ 144 సెక్షన్ ప్రయోగానికి తమ అసమ్మతిని తెలియజెయ్యాలనీ, రాష్ట్రంలోని కార్మిక సంస్థలన్నీ యీ చర్యలను ఖండిస్తూ తీర్మానాలుచేసి మద్రాసు ప్రభుత్వానికి పంపాలనీ కోరుతున్నారు.

మద్రాసు రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నిధికి

అధ్యక్షుని విజ్ఞప్తి

మద్రాసు, మార్చి 12

మద్రాసు రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వి. చక్కరయ్యచట్టియార్ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"రాష్ట్రట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఆర్థికంగా చాలాక్లిష్టదశలోవుంది. ఈ మధ్య జరిగిన కార్మికనాయకుల అరెస్టులతో యిది మరీ విషమించింది. ఈ ఆర్థిక దుస్థితితో నిత్యకార్యక్రమం సాగించడమే చాలాకష్టమవుతోంది.

మన నిత్యకార్యక్రమాన్ని సాగించడానికి డబ్బుచాలా అవసరం. కాబట్టి అనుబంధ కాలంనీ విరివిగా డబ్బు వసూలుచేసి పంపాలి. సభ్యత్వాని కనుగుణ్యంగా ప్రతి కార్మికసంఘమూ, నిధి వసూళ్ళు సాగించాలి.

"కవీన కొర్కెలదినం "బాడ్జీలు (1 అణా చొప్పున) విరివిగా అమ్మి, వెంటనే డబ్బు పంపాలి. (ఆఫీసు కార్యదర్శి, మద్రాసు ప్రొవిన్షియల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్, అపరపాలీ హౌస్, 157 బ్రాడ్వే, మద్రాసు)

ఎరువుల పంపకం వెంటనే జరగాలి

గన్నవరం, మార్చి 14

వ్యవసాయశాఖవారు గన్నవరం తాలూకాకు వేరుశనగపండి కోటా ఫిబ్రవరి 26 వ తేదీనే యిచ్చారు. కాని ఆపిండి రైతులకు పంచవలసిందిగా యిప్పటివరకు ఉత్తరువులు రాలేదు. వంగ మొదలయిన తోటలకు ఎరువు కావలసిన రైతులు తరుణం మించిపోతోందని ఆతురతపడుతున్నారు. పై అధికారులు వెంటనే ఆకోటాను రైతులకు పంచవలసిందిగా ఉత్తరువు యివ్వాలి.

పుంగనూరు జమీలో అధ్వాన్న పరిస్థితి

90 చెరువులు తెగి, 250 పూడి ఉన్నాయి

మదనపల్లి, మార్చి 10

ఈనెల 6 వ తేదీన మదనపల్లిలోను, పెంచుపాడులో రైతుసంఘ యాజమాన్యాన బహిరంగసభలు జరిగాయి. రామసముద్రంలో జరిగిన సభను శ్రీ వెంకటరమణగారు అధ్యక్షత వహించారు. 600 మంది ప్రజలు హాజరయ్యారు. పుంగనూరు తాలూకా రైతుసంఘ అర్గనైజరు వాలీశ్వర రావుగారు, మదనపల్లితాలూకా రైతుసంఘాధ్యక్షులు యస్. రాధాకృష్ణగార్లు పై సభలో రైతు సమస్యలు రాజకీయాలను గురించి ఉపన్యసించారు.

ఒక్క పుంగనూరు జమీలోనే 90 చెరువులు పూర్తిగా కట్టలుతెగి పాడైపోయాయని 250 చెరువులు పూడిపోయాయనీ, రైతులెంతగోలపెట్టినా జమీందారులక్ష్యపెట్టలేదనీ, ఇట్టి జమీందారులను ఎట్టి నష్టపరిహారం లేకుండా వెంటనే రద్దుచేయాలనీ ఉపన్యాసకులు హెచ్చరించారు. అట్లీ ప్రకటనలోని కుటిలత్వాన్ని బట్టయలుచేస్తూ అన్నిపార్టీలు కలిసి అంతిమ స్వాతంత్ర్యపోరాటాన్ని సాగించాలనీ, కమ్యూనిస్టులపైగుడ్డిద్వేషంతో ఆర్డినెన్సులు ప్రయోగించి స్వాతంత్ర్య పోరాటాన్ని భగ్నంచేయడం తగదనీ ఉపన్యాసకులు చెప్పారు.

తర్వాత జమీందారీలను నష్టపరిహారం లేకుండా రద్దుచేయాలనీ, శాంతిరక్షణ చట్టాన్ని రద్దుచేసుకోవాలనీ, రైతులకు, కూలీలకు దైనందిన జీవితావసర వస్తువులు కంట్రోలు రేట్లకు ప్రభుత్వమే అందించాలని పై సభలలో తీర్మానించారు. ఆర్డినెన్సుక్రింద అరెస్టుకాబడినవాయకులను వెంటనేవిడుదల చేయాలనీ, ఉన్న వారంట్లు రద్దుచేసుకోవాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ, వందలకొలది సంతకాలతో మహజర్లు వ్రాసి ప్రభుత్వానికి పంపించారు.

పెంచుపాడు సభలో గ్రామంలోని బోర్డు ఎలిమెంటరీ పాఠశాలను ఎత్తివేయబోవటం అన్యాయమనీ, జిల్లాబోర్డు పై ప్రయత్నాన్ని మానుకోవాలనీ తీర్మానించారు. సభకు యం. చిన్నారాయణరెడ్డిగారు అధ్యక్షతవహించారు. 250 మంది గ్రామ ప్రజలు సభకు వచ్చారు.

పుంగనూరు తాలూకా చెంబకూరు గ్రామంలోకూడ రైతుసంఘ యాజమాన్యాన 800 మంది ప్రజలతోసభ జరిగింది. ఆర్. చినవెంకటరెడ్డిగారు అధ్యక్షత వహించారు. అరెస్టుకాబడిన చిత్తూరుజిల్లా నాయకులను విడుదల చేయాలనీ, చెరువులు ప్రభుత్వమే మరమ్మతు చేయాలనీ, నిర్బంధ ధాన్య సేకరణ మానాలనీ తీర్మానించారు.

కాశీ సోమశేఖరాచారిగారిని అధ్యక్షులుగాను, మంకర వీరభద్రరావుగారిని ఉపాధ్యక్షులుగాను, కొల్లి సత్యనారాయణగారిని ప్రధాన కార్యదర్శిగాను, రామిశెట్టివేణుగోపాలరావు, చన్నీళ్ళ రామారావుగార్లను సహాయ కార్యదర్శులుగాను మరి 10 మందిని కార్యనిర్వాహక సభ్యులుగాను ఎన్నుకున్నారు.

రైతునాయకులను విడుదల చేయాలి

తిరువూరు, మార్చి 13

తిరువూరుతాలూకా రైతుసంఘ ప్రతినిధుల సమావేశం గొల్లమందల గ్రామంలో యీనెల 11 వ తేదీన పేట రామారావుగారి అధ్యక్షతను జరిగింది. ఈ సమావేశంలో యీ క్రింది తీర్మానాలు చేయబడినవి.

మద్రాసుప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్సును శాసనం చేయుటను ఖండిస్తూ, ఆర్డినెన్సు క్రింద అరెస్టుకాబడిన రైతు, కార్మిక నాయకులను విడుదలచేయాలని తీర్మానించారు. రైతాంగాన్ని పీల్చిపిప్పిచేస్తున్న జమీందారీ విధానాన్ని ఎట్టి నష్టపరిహారంలేకుండా రద్దు చేయాలనీ, యీలోగా తేటోయే ఎస్టేట్సు ల్యాండు రివిన్యూబిల్లులోని లోపములు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం సూచించిన విధంగా సవరించవలసిందిగాను కోరుతూ తీర్మానించారు.

ధాన్యానికి సరైనధర రైతుకు వచ్చేట్టు కనీసధర నిర్ణయించాలనీ, జీవితావసర వస్తువులు కంట్రోలు ధరలకు కోఆపరేటివ్ స్టోర్సు ద్వారా యిప్పించాలనీ తీర్మానించారు.

ప్రాథమికోపాధ్యాయుల కోర్కెలు నెరవేర్చవలసిందిగా తీర్మానించారు. ఏప్రిల్ 2 వ తేదీని తాలూకా రైతుమహాసభ జరుపుటకు నిర్ణయిస్తూ రైతాంగమంతా మహాసభకు అన్నివిధాలా తోడ్పడాలని తీర్మానించారు. ఇంకా ప్రకాశంగారి సహ్యవిధానం, కార్మిక పోరాటాలు, పోస్టాఫీసులు మొదలైనవాటిపై తీర్మానాలుచేశారు. నూతన సంవత్సరమునకు

డిమాన్‌స్ట్రేటరుపై చర్యతీసికోవాలి

అమలాపురం, మార్చి 11

2 వ పంటకు ఎరువులకోసం అమలాపురం తాలూకా వుప్పలగుప్తం ఫిర్కాలో రైతులు పెట్టుకున్న అప్లు దరఖాస్తులు మంజూరు కాబడి మార్చి 3, 4 వ తేదీంలోనే డిమాన్‌స్ట్రేటరుకు వచ్చినట్లు తెలుస్తున్నది. అయినా డిమాన్‌స్ట్రేటరు ఇప్పటివరకు ఎరువులు పంచనేలేదు. సాధారణంగా 2 వ పంటకు ఫిబ్రవరి ఆఖరువారంలో ఎరువు వేయాలి. మార్చి సగమవుతున్నా ఎరువు అందనందున పంటలకు విపరీతంగా నష్టం కలిగింది. ఈవిషయం డిప్యూటీ కలెక్టరుకు తెలియజేయబడింది. డిమాన్‌స్ట్రేటరుపై యీ నష్టాన్ని గురించి తగు చర్యతీసుకోవాలని అమలాపురం తాలూకా రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ కె. వీరాస్వామినాయుడుగారు వ్రాస్తున్నారు.

ధాన్యసేకరణ పద్ధతి మార్చాలి

ఫిర్కా ఆహారసభలో తీర్మానాలు

పులివెందం, మార్చి 8

సింహాద్రిపురంఫిర్కా ఆహార మహాసభ 6 వ తేదీన సింహాద్రిపురంలో శ్రీ సింగం శివారెడ్డిగారధ్యక్షతక్రింద జరిగింది. మహాసభలో ఫిర్కాలోని 10 గ్రామాలమండి వచ్చిన దాదాపు రెండువేలమంది ప్రజలు పాల్గొన్నారు.

తమఖర్చులకుపోగా మిగిలినధాన్యమును, జీవితావసర వస్తువులు ముఖ్యంగా ఆహారపదార్థాలు, వ్యవసాయ పరికరాలు, ప్రభుత్వం సప్లయిచేయనిదే గ్రామదిపోలకు కంట్రోలు రేటుకు యే రైతుకూడా ధాన్యాన్నియివ్వడం కష్టంకనుక ప్రభుత్వావారు రైతులఅవసరాలు తీర్చడంద్వారా ధాన్యంసేకరించి ఫిర్కాలోని వ్యవసాయకూలీలు, చేనేతపారిశ్రామికులు, ఉపాధ్యాయులు మొదలగువారికి సప్లయి చేయాలనీ తక్కువైనదానిని యితర జిల్లాలనుండి తెప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఈ ఫిర్కా ప్రజలకు మొక్కజొన్నలు రేషన్ యివ్వడం ఆపుచేయాలనీ, ప్రస్తుతం సప్లయి అయ్యేబియ్యం, చక్కెర మొదలైన రేషను పదార్థాల కోటా పెంచాలనీ, కొన్నిరి మానె, అగ్గిపెట్టెలు గ్రామకమిటీ డిపోలకు సప్లయిచేయించాలనికోరారు. తాలూకాహోల్ సేల్‌కో-ఆపరేటివ్ స్టోరులో జరిగేఅక్రమాలను తొలగించాలనీ, తాలూకా ఆహారకమిటీ అజమాయిషీక్రిందనే, ప్రతి రేషనువస్తువు పంపకము సాగించాలనీ, ప్రభుత్వమువారిని కోరుతూ తీర్మానించారు.

కమ్యూనిస్టు పార్టీనిధికి ఆంధ్ర ప్రజల కానుకలు

తెనాలి తాలూకా

తెనాలితాలూకాలో పార్టీసభ్యులు పార్టీనిధికి కామ్రేడ్ సుందరయ్య పిలుపును సకాలంలో అందుకొన్నారు. పార్టీపై ప్రభుత్వ క్రూర నిర్బంధవిధానాన్ని కళ్ళార చూశారు. ఇట్టి సమయంలో కష్టజీవులపార్టీని కంటికి రెప్పలాగా కాపాడుకోవలసిన అవసరాన్ని గుర్తించి గ్రామాలలో దళాలుగా ఏర్పడి పార్టీనిధి వసూళ్ళు ప్రారంభించారు, ఇప్పటివరకు పార్టీకార్యాలయానికి ఈక్రిందివిధంగా విరాళములు తేవాయని ఆఫీసు కార్యదర్శి వ్రాస్తున్నాడు.

అమృతలూరు	1098	2	0
కంచెర్లపాలెం	225	0	0
అనంతవరం	150	0	0
తెనాలిపట్టణం	130	2	0
దుగ్గిరాల	30	0	0
గుడివాడ	20	0	0
ఎరుకలపూడి	20	0	0
దావులూరు	60	0	0
జాగర్లమూడి	20	0	0
యలవర్రు	102	0	0
కొల్లిపర	8	0	0
యీమని	8	0	0
	1874	4	0

అంపాపురం

గన్నవరం తాలూకా అంపాపురం గ్రామములో యీనెల 7 వ తేదీన కమ్యూనిస్టుపార్టీ యాజమాన్యమున బహిరంగసభ జరిగింది. సభలో స్థానిక పార్టీ ఆర్గనైజర్లు మనదేశాన్ని ఎదుర్కొన్న విషమపరిస్థితులలో కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమమును వివరించి పార్టీని ప్రజలు పోషించవలసిన ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు.

మరునాడు ఇంటింటికి తిరిగి చందాలు అడుగగా కాంగ్రెసు - కమ్యూనిస్టు విభేదాలు అవతలపెట్టి అనేకమంది తమ శక్తికొలది యీ క్రింది విధంగా చందాలు యిచ్చారు.

వల్లూరుపల్లి జానకిరామయ్య	50	0	0
వల్లూరుపల్లి కాశీవిశ్వేశ్వరరావు	20	0	0
కోటగిరి సత్యనారాయణ	20	0	0
కాకాని వెంకటసుబ్బయ్య	10	0	0
చిల్లర వసూళ్ళు (రూ. 10 లకు తక్కువ చందాలు)	103	0	0
	330	0	0

వివాహ సందర్భంలో

పశ్చిమ గోదావరిజిల్లా వీరవాసరం గ్రామంలో సామాన్య కుటుంబీకులయిన శ్రీ కోడిదాసు శివయ్యగారు తన పెండ్లి సమయంలో కోరకపోయినా తమంతతమకే లేచి "మాబోటి పేదల పాలిట కల్పవృక్షమైన కమ్యూనిస్టుపార్టీకి ఈ శుభ సమయంలో మా వధూ వరుల తరపున ఈ పది రూపాయల కానుక స్వీకరించండని పెండ్లికి హాజరయిన పార్టీ కామ్రేడ్ చేతికిచ్చారు.

మహిళల ముందడుగు

వీరులపాటి మహిళా కామ్రేడ్స్ పార్టీనిధికి యిచ్చిన పిలుపును వెంటనే అందుకుని రెండు రోజులలో 50 రూపాయలు వసూలు చేయ గలిగారు. ఇంటి దగ్గర పెత్తనంలేని స్త్రీలు, కాంగ్రెసు వాదుల యిండ్లలోని స్త్రీలు కూడా కమ్యూనిస్టుపార్టీనిధికి ఉదారంగా చందాలు యిచ్చి స్వాతంత్ర్య పోరాటంపట్ల తమకున్న ఉత్సాహాన్ని చూపెట్టారు.

బెజవాడ సబ్‌మేజస్ట్రేటు అసభ్య ప్రవర్తన

బార్ అసోసియేషన్ తీర్మానం

బెజవాడ, మార్చి 14

ఈనెల 7 వ తేదీన బెజవాడ తాలూకా సబ్‌మేజిస్ట్రేటు శ్రీ డి. శేషుదాసన్ తనను బహిరంగ కోర్టులో దుర్భాషలాడి అగౌరపరచాడని బెజవాడ అడ్వొకేటు శ్రీ పొన్నం వీరరాఘవయ్యగారు బార్ అసోషియేషను వారికి ఫిర్యాదుచేశారు.

నిన్న బెజవాడ బార్ అసోషియేషన్ శ్రీ దిగవల్లి శివరావుగారి అధ్యక్షతను సమావేశమయింది శ్రీ వీరరాఘవయ్యగారి ఫిర్యాదునుబలపరచుతూ శ్రీయుతులుఅయ్యూరి రంగాచార్యులు, వి. మధుసూదనదాసు, శిష్టువర ప్రసాదశాస్త్రి, ఆరజి వీరభద్రరావు(ప్లీడర్లు)గార్లు వాజ్మూలాలిచ్చారు. బార్ అసోషియేషన్ విచారించి మేజస్ట్రీటుగారి భాషణలు అనుచితములనియు, అవశ్యములనియు, నింద్యములనియు భావించి, యిందును గురించి తగుచర్య తీసుకొనవలసిందిగా తీర్మానంచేసి: జిల్లామేజస్ట్రేటుకు, మద్రాసు ప్రభుత్వానికి సదరు తీర్మానాన్నిపంపించారు.

రేషన్ షాపులకు ధాన్యం అందించాలి

చెన్నూరు సభలో తీర్మానం

చెన్నూరు, మార్చి 13

నెల్లూరుజిల్లా చెన్నూరు గ్రామంలో నిన్నటి దినం శ్రీయుత [illegible] అధ్యక్షతను బహిరంగసభ [illegible]. సభకు సుమారు 400 మంది ప్రజలు [illegible]. సభలో శ్రీ.పి.రాఘవయ్య [illegible] చేనేత సంఘ కార్యదర్శి,) [illegible] (గూడూరు డివిజన్, [illegible] యూనియన్ సహాయ కార్యదర్శి) [illegible] అహార కొరతను గురించి [illegible]. గ్రామంలో మూడు వారాలనుండి [illegible] షాపులకు, ధాన్యం సప్లయి చేయ[illegible] వల్ల బీదప్రజలు చాలామంది [illegible] వలసి వస్తున్నది. కనుక తక్షణ[illegible] సప్లయి చేయించాలని జిల్లాకలెక్టరు[illegible] రేషనింగు ఆఫీసరు, తాలూకాసప్లయి[illegible]గార్లను కోరుతూ తీర్మానించారు.

సుద్దపల్లి రేషన్ డిపో మూసివేశారు

సుద్దపల్లి, [illegible]

గతనెల 25 వ తేదీనుండి సుద్దపల్లి[illegible] డిపోను డీలరు మూసివేసాడు. [illegible] మంది యివ్వవలసిన 300 బస్తాలు [illegible] యివ్వనందున ఈ డిపోకు తాసీల్దారు [illegible] సప్లయిచేయనన్నారని డీలరు అంటు[illegible].

ఆవలిగ్రామంలో పండినవంతా [illegible] అదికాస్తా వేజండ్ల ఫ్యాక్టరీ వారు [illegible] కొని వేశారు. ఇంత వరకు గ్రామం[illegible] బీదలు ప్రొద్దుస్తమానం కష్టించి సాయంత్రం వేజండ్లకు పోయి రూపాయకు మానెడు సోలెడు బియ్యం చొప్పున కొని తెచ్చుకున్నారు. ఇప్పుడదికూడా దొరకక చాల[illegible] పస్తులుండ వలసి వస్తోంది. అహార కమిటీ ప్రెసిడెంటు తాను చేయగలిగిందేమీ లేదంటున్నారు. గ్రామంలో ఏకొద్దిమందో ధాన్య మివ్వ లేదని అందరినీ మార్చి చంపటం తగదనీ, వెంటనే అధికార్లు గ్రామానికి అవసరమైన బియ్యం సప్లయి చేయించాలని కె. యస్. శాస్త్రి గారు వ్రాస్తున్నారు.

ముప్పవరంలో అన్నార్తుని మరణం

ముప్పవరం, మార్చి 1[illegible]

కందుకూరుతాలూకా ముప్పవరం గ్రామ రేషన్‌డిపోలో గత సంవత్సరం నవంబరు నెలమండి జొన్నలు, బియ్యం సరిగా అందటములేదు. ప్రతివారం ముందువచ్చినవారికి కొద్దో గొప్పో దొరకటం, లేనివారికి లేకపోవడం జరుగుతోంది. 15 రోజులమండి అవలు సరుకేలేదు, బ్లాక్‌మార్కెట్‌లో ధరలు విపరీతంగా ఉన్నాయి. పేదకుటుంబాలు పస్తులుండవలసి వస్తోంది. ఈవిధంగా తినటానికి కాలక్షేపంచేయడంమూలాన నిన్న రామబ్రహ్మం అనే వ్యక్తి అసువులు కోల్పోయాడు. ప్రభుత్వం వెంటనే శ్రద్ధతీసికొని గ్రామానికి తగినన్నిధాన్యం సప్లయిచేసి పేదలప్రాణాలు కాపాడాలని యస్. యల్. నారాయణగారు వ్రాస్తున్నారు.

నందిగామనుండి జొన్నలు ఎగుమతి

నందిగామ, మార్చి [illegible]

నందిగామ తాలూకా రైతుసంఘ ఉపాధ్యక్షులు జి. రామిరెడ్డిగారిలా వ్రాస్తున్నారు:

నందిగామ తాలూకా ప్రజలకు ముఖ్య ఆహారమైన జొన్నపంట ఈ సంవత్సరం బాగా నష్టమయింది. కంట్రోలు ధర రు. 19 లుంటే మార్కెట్‌లో రు. 30 ల వరకు అమ్ముతున్నారు. వ్యాపారస్థులు, దొంగ వర్తకులు. ఇప్పటిమండి వత్సవాయి తాలూకాకు బ్లాక్‌మార్కెట్ ధరలకు జొన్నలు ఎగుమతి చేస్తున్నారు. ఈ ఎగుమతులు నాపకపోతే ముందు ముందు తాలూకా తిండి కరువుకు గురిఅవుతుంది, ఇప్పటికే పేదలు కొనలేకపోతున్నారు. ప్రభుత్వం గాని, తాలూకా ఆహారకమిటీగాని ఇప్పటికి ధాన్యం గింజలుకూడ సేకరించినట్లు లేదు.

అధికారులు వెంటనే ఈ ఎగుమతులు ఆపటానికి చర్యతీసికోవాలి. తాలూకాఅంతటా తగినన్ని జొన్నలు సేకరించి డిపోలలో నిల్వచేయాలి. జొన్నలతోపాటు వెంటనే బియ్యం తెప్పించే ఏర్పాటులు చేయించాలి.

END OF ISSUE